## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల,సిద్దిపేట   మంగళవారం 18 మార్చి 2025  పేజీలు : 6  వేల : 2.00


## ప్రభుత్వ పథకాల్లో పార్టీలను చూడొద్దు సీఎం రేవంత్ రెడ్డి



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే 54వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని సీఎం రేవంత్రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేసిన రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు."ఎలాంటి ఆరోపణలు లేకుండా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తున్నాం. ప్రభుత్వ పథకాల విషయంలో పార్టీలను చూడొద్దని అధికారులకు సూచిస్తున్నా. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు వారి జనాభా మేరకు న్యాయం చేస్తాం"అని అన్నారు.

## మార్చి 17 నుంచి యువ వికాసం పథకానికి అప్లికేషన్లు




రాజీవ్ యువ వికాసం పథకం ఆన్‌లైన్ అప్లికేషన్ల ప్రక్రియను సీఎం రేవంత్ రెడ్డి సోమవారం ప్రారంభించనున్నారు. ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువత ఎవరైనా ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. ఏప్రిల్ 6 నుంచి మే 31 వరకు అప్లికేషన్ల వెరిఫికేషన్ కొనసాగుతుంది. అర్హులను ఎంపిక చేసి, రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున (జూన్ 2) లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేస్తారు. ఈ పథకం కింద ఒక్కొక్కరు గరిష్టంగా రూ. 3 లక్షల వరకు ప్రభుత్వం నుంచి సబ్సిడీ పొందవచ్చు. ఈ పథకం కింద దాదాపు 5 లక్షల మందికి రూ. 6 వేల కోట్లతో సబ్సిడీ రుణాలను ప్రభుత్వం మంజూరు చేయనుంది. దీన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా అమలు చేయనుంది. ఈ పథకానికి సంబంధించిన అర్హతలు, ఎంపిక విధానం తదితర వివరాలు ఆయా కార్పొరేషన్ల వెబ్‌సైట్‌లో ఇప్పటికే వెల్లడించారు. గిరిజనులకు ఐటీడీఏలో దరఖాస్తులు..ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనులు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలంటే ఐటీడీఏ అధికారులను సంప్రదించాలని గిరిజన సహకార ఆర్థిక సంస్థ తెలిపింది. అర్హులకు కేటగిరీ 1, 2, 3 వారీగా రుణాలు ఇవ్వనున్నట్టు తెలిసింది. కేటగిరీ 1 కింద రూ. లక్ష వరకు రుణాలు అందిస్తారు. ఇందులో 80 శాతం రాయితీ పోను, మిగతా 20 శాతం లబ్ధిదారు భరించడమో లేదా బ్యాంక్ నుంచి రుణం తీసుకోవడమో ఉంటుంది. కేటగిరీ 2 కింద రూ. లక్ష నుంచి రూ. 2 లక్షల వరకు రుణాలు ఇస్తారు. ఇందులో 70 శాతం రాయితీ ఉంటుంది. కేటగిరీ 3 కింద 60 శాతం రాయితీతో రూ. 3 లక్షల వరకు రుణాలు ఇస్తారు. భట్టి, పొన్నం సమీక్ష..రాజీవ్ యువ వికాసం పథకంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్‌లోని ప్రజాభవన్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. పథకం విధివిధానాలపై చర్చించారు. నిరుద్యోగ యువతకు ఇదొక సువర్ణ అవకాశమని భట్టి , పొన్నం అన్నారు. పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు ఏర్పరచడానికి ఈ పథకం దోహదపడుతుందన్నారు. సమావేశంలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్ల చైర్మన్లు ప్రీతం, బెల్లయ్య నాయక్, ఒబేదుల్ల కొత్వాల్ పాల్గొన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## తెలంగాణ గోవిందం ఎమ్మెల్యేల సిఫార్సు

# లేఖలకు తిరుమలలో ప్రత్యేక దర్శనం




తిరుమల శ్రీవారి వీఐపీ దర్శనానికి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలకు అనుమతిస్తున్నట్లు ప్రకటించింది టీటీడీ. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఒక ప్రజాప్రతినిధికి రోజుకు ఒక సిఫార్సు లేఖను మాత్రమే అనుమతి.. అలాగే ఒక సిఫార్సు లేఖపై 6 మందికి వీఐపీ దర్శన అవకాశం ఉంటుంది. మార్చి 24 నుంచి ఈ విధానం అమలు చేయనుంది టీటీడీ. వీఐపీ బ్రేక్ దర్శనాలకు తెలంగాణ ప్రజా ప్రతినిధుల నుంచి సిఫార్సు లేఖలను ఆది, సోమ వారాల్లో మాత్రమే స్వీకరించనుంది టీటీడీ. వీఐపీ బ్రేక్ దర్శనం సిఫార్సు లేఖలపై ప్రతి సోమ, మంగళవారం శ్రీవారి దర్శనం ఉండనుంది. బ్రేక్ దర్శనం సిఫార్సు లేఖలను ఒక రోజు ముందుగానే తిరుమల కొండపైనే ఉన్న టీటీడీ కార్యాలయం కౌంటర్లలో ఇవ్వాల్సి ఉంటుంది. అదే విధంగా రూ. 300 ప్రత్యేక దర్శనం టికెట్లకు సంబంధించి సిఫార్సు లేఖలను బుధ, గురు వారాలలో మాత్రమే స్వీకరించనుంది టీటీడీ. అదే రోజు శ్రీవారి దర్శనం భాగ్యం ఉ ండనుంది. తిరుమలలో అందుబాటులో ఉన్న వసతి సౌకర్యాలను, ఇతర భక్తుల దర్శన సమయాలను దృష్టిలో ఉంచుకుని సుదీర్ఘంగా చర్చించిన అన్ని అంశాలను పరిగణలోకి తీసుకున్న అనంతరం టీటీడి ఈ మేరకు నిర్ణయించింది. ఈ మార్పులను భక్తులు దృష్టిలో ఉంచుకొని టీటీడీకి సహకరించవలసిందిగా కోరింది. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై దర్శనం కల్పించాలన్న డిమాండ్లు కొంత కాలంగా గట్టిగా వినిపిస్తున్నాయి. ఇటీవల కాలంలో తెలంగాణ ప్రజాప్రతినిధులు వార్నింగ్స్ కూడా ఇచ్చారు. ఈ క్రమంలోనే టీటీడీ పాలకమండలి ఈ నిర్ణయం తీసుకున్నది.

## సీసీ రోడ్డు పనుల నాణ్యత ప్రమాణాల పరిశీలన

# కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి



**తెలంగాణస్టేట్ఇంచార్జ్, భాస్కర్ చారి,మార్చి16, మనవార్త.**
మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నెహ్రూ నగర్ కాలనీ బ్లాక్ 3 లో కోటి ఇరవై లక్షల రూపాయలతో జరుగుతున్న సీసీ రోడ్డు పనుల నాణ్యత ప్రమాణాలను పరిశీలించిన కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ సందర్భంగా డ్రైనేజీ పైపులైన్ల మరమ్మతులు,మాన్ హోల్ ఛాంబర్ మరమ్మతులు ఏమైనా ఉంటే యుద్ధ ప్రాతిపదికన చేయాలని జలమండలి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీఎచ్ఎమ్సీ డీఈ రూపా, ఏఈ శ్రవంతి వర్క్ ఇన్స్పెక్టర్ రామారావు, భిక్షపతి మరియు స్థానిక నాయకులు కటర్ల భాస్కర్, బాసిత్, ప్రకాష్, భూషనం శ్రీనివాస్, కాల్వల అంజి, రామంజి, దీపక్ సింగ్, ఉస్మాన్,రాపోలు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భర్త వేధింపులు తట్టుకోలేక హైదరాబాద్‌లో

# మహిళ ఆత్మహత్య




భర్త వేధింపులు తట్టుకోలేక అంబర్ పేట పటేల్ నగర్ లో ఓ మహిళ ఆత్మహత్య చేసుకుంది. కామారెడ్డి జిల్లాలోని ఇస్సానగర్ కు చెందిన రేఖ(27)కు 2018లో అంబర్ పేటకు చెందిన పిడుగు నవీన్(37)తో వివాహమైంది. స్క్రాప్ వ్యాపారం చేసే నవీన్?మద్యానికి బానిసయ్యాడు. కొన్నాళ్లుగా రేఖ మరొకరితో వివాహేతర సంబంధం పెట్టుకుందని అనుమానిస్తూ వేధిస్తున్నాడు. రోజూ తాగొచ్చి భార్యతో గొడవ పడుతున్నాడు. తీవ్ర మనస్తాపానికి గురైన రేఖ ఈ నెల10న సాయంత్రం 4 గంటల సమయంలో ఇంట్లో పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుంది. తీవ్రంగా గాయపడిన ఆమెను నవీన్?ఉస్మానియా ఆస్పత్రిలో చేర్పించాడు. తర్వాత మెరుగైన వైద్యం కోసం రేఖ తల్లిదండ్రులు కాచిగూడలోని టీఎక్స్ హాస్పిటల్ కు మార్చారు. చికిత్స పొందుతున్న రేఖ ఆదివారం తెల్లవారుజామున చనిపోయింది. తన అల్లుడే బైక్ లో పెట్రోల్ తీసి రేఖను కాల్చి చంపాడని మృతురాలి తల్లిదండ్రులు అంబర్?పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదైంది.

## సోషల్ మీడియా పోస్టులపై ఎన్ఎస్ యుఐ నాయకులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు




**ఇల్లంతకుంట మార్చి 17 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):** ఇల్లంతకుంట మండలంలోని ఎన్ఎస్ యుఐ నాయకులు ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్,ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు వెలుపుల సాయిప్రసాద్,మానకొండూరు నియోజకవర్గం ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు మాడ కిషోర్ రెడ్డి వారి ఆదేశాలనుసారంతో సోషల్ మీడియా లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై దుర్భాషలాడుతూ రేవంత్ పరిపాలనపై అసభ్యకరంగా సోషల్ మీడియాలో (రవి పులుసు ఎన్నారై బిఆర్ ఎస్ యు కె) ట్విట్టర్ అకౌంట్లో పోస్ట్ చేసిన వ్యక్తిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్ యుఐ ఇల్లంతకుంట మండల అధ్యక్షులు జెట్టి యశ్వంత్ కుమార్ మండల పోలీస్ స్టేషన్లో సోమవారం రోజున ఎస్సై శ్రీకాంత్ గౌడ్ కి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ఎవరినైనా అసభ్యకరంగా కానీ దుర్భసలాడుతూ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తే చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల ఉపాధ్యక్షులు మచ్చ కుమార్ ప్రధాన కార్యదర్శి మూడపెల్లి వంశీ యూత్ కాంగ్రెస్ నాయకులు చీర్లవంచ సాయివర్మ ఎన్ఎస్ యుఐ నాయకులు పాల్గొన్నారు.

## గాలిపల్లి లో ఆలయాల చైర్మన్లు ఏకగ్రీవం...



**ఇల్లంతకుంట మార్చి 17 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):** ఇల్లంతకుంట మండలంలోని గాలిపల్లి గ్రామంలో శ్రీ వేణు గోపాల స్వామీ,గౌరీశంకర ఆలయాల చైర్మన్లు గా సింగిరెడ్డి నారాయణ రెడ్డి,సుధగోని వెంకటేశంగౌడ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.సోమవారం రోజున ఆలయాల ప్రాంగణంలో నూతన కమిటీలను ఏన్నుకున్నారు.సభ్యులుగా పిల్లి బాలవ్వ,మిట్టపెల్లి భాగ్యలక్ష్మి,బద్ధం సుగుణ,పర్శరాం,లక్ష్మి,అచ్చయ్య,లచ్చిరెడ్డి,తాళ్లపెల్లి రమేష్ గౌడ్,పొన్నాల శ్రీనివాస్,సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఫీసు సంజీవ రెడ్డి,సింగిరెడ్డి రమణారెడ్డి లు ఎన్నికయ్యారు.తోలుత ఆలయాలల్లో జరిగిన ఉత్సవాలకు ఆధాయ వ్యాయాలపై,ఆలయాలాభివృద్ధిపై,ఉగాది,శ్రీరామ నవమి,మహా శివరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకునేలా గ్రామస్థులు,భక్తులు భాగస్వామ్యం కావాలని కోరారు.నూతన చైర్మన్లను సన్మానించారు.ఈ సమావేశంలో సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి,మాజీ ఎంపిపి సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి సింగిరెడ్డి శ్యామాలదేవి,మల్లుగారి దేవేందర్ రెడ్డి,కుంభం సూర్యనారాయణ,తాటికొండ అంజయ్య,బద్ధంఎల్లారెడ్డి,బట్టు శ్రీనివాస్, సెకరేటరీ అనీల్,గ్రామాస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఖో ఖో పోల్స్ వితరణ...



**ఇల్లంతకుంట మార్చి 17 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):** ఇల్లంతకుంట మండలంలోని గాలిపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు నర్సక్కపేట గ్రామానికి చెందిన కొత్త శ్రీనివాసరెడ్డి సోమవారం రోజున మూడు వేల రూపాయల విలువగల ఖో ఖో పోల్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేకల పావని కి అందించారు.ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి అందించిన పోల్స్ వలన మా పాఠశాల విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు,ఖో ఖో పోల్స్ వితరణ చేసిన కొత్త శ్రీనివాస్ రెడ్డిని ప్రధానోపోద్యాయురాలు తో పాటు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.


## ఎస్సీ వర్గీకరణ బిల్లు వెంటనే పెట్టాలి..




**-ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంద రాజు..**

**ఇల్లంతకుంట మార్చి 17 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):** కొనసాగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ చట్టం కోసం బిల్లును వెంటనే ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ.పద్మశ్రీ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు శ్రీ.మంద కృష్ణ మాదిగ వారి ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంద రాజు మాదిగ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న దీక్షలు 5వ రోజుకు చేరుకోగ.ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ చట్టం కోసం ఈ నెల 17 న జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు పెడతామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షల్లో ఉద్యమ కార్యక్రమాల్లో మాదిగ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలనలి కోరారు.సోమవారం రోజు దీక్షలో భాగంగా మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు చల్లా నారాయణ,ఇల్లంతకుంట మాజీ ఎంపీటీసీ భాస్కర్ గౌడ్ దీక్షకు సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సావనపెల్లి శంకర్ మాదిగ,బొడ్డు వెంకటేశం,మండల ఉపాధ్యక్షులు కాసుపాక సురేష్ మాదిగ,పట్నం మహేందర్,మంద రవి,కళాకారుల సంఘం ఉపాధ్యక్షులు పసుల బాలరాజు,మండల సీనియర్ నాయకులు పసుల వెంకన్న మాదిగ,కాసుపాక శంకర్ మాదిగ,కాసుపాక రాములు,దొంతి మల్లయ్య,సుంకాపాక ఎల్లయ్య,కుంటల రామచంద్రం,తడ్కాపెల్లి రాములు,తాడకపెల్లి.శంకర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి మోడీ 130 లక్షల కోట్ల అప్పులు చేశారు



**-అసెంబ్లీలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య..**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 17 / మన వార్త జిల్లా ప్రతినిధి**

భారత దేశాన్ని పాలించిన ప్రధాన మంత్రుల కంటే ఈ పది సంవత్సరాల్లో ప్రధాన మంత్రి నరెంద్ర మోడీ 130 లక్షల కోట్ల అప్పులు చేశారు. బీసీ అంశం మాట్లాడమంటే మోడీ అంశం గురించి మాట్లాడటం ఏంటన్నారు.ఇంత అప్పు చేసి భారతదేశాన్ని ఎక్కడ తాకట్టు పెట్టాలని చూస్తున్నారన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ద్వారా బీసీ కులగణన చేయాలనే సంకల్పంతో ముందుకొచ్చారని , అందుకే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ ఆశయాన్ని నెరవేర్చారు. రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అయితే ప్రతి రాష్ట్రంలో కులగణన జరిగేది.కులగణన వల్ల ప్రతి కుటుంబం యొక్క వివరాలు ఎక్స్ రే లాగా సమాచారం ఉంటుందని , కులగణన చేపట్టడం జరిగింది.రేవంత్ రెడ్డి బీసీల గురించి ఆలోచించి బీసీ బిల్లు ప్రవేశ పెడుతున్న సందర్భంలో బీసీల కోసం మాట్లాడకుండా మోడీ గురించి ఎలా మాట్లాడుతారని ప్రశ్నించారు. గడిచిన పది ఏళ్లలో బీసీలను అనగదొక్కారు..ఇప్పుడు బీసీ బిల్లు పై చర్చలో కూడా బీసీల కోసం మద్దతు ఇవ్వకపోవడం ఏంటని మండిపడ్డారు. రేవంత్ చేసిన బీసీ కులగణనకు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెడుతున్న బిల్లుకు మద్దత్తు ఇవ్వాలన్నారు.

## కలెక్టరేట్ ముందు అంగన్వాడీల 48 గంటల మహా ధర్నా



**-రిటైర్మెంట్ అయిన టీచర్లకు హెల్పర్స్ కు రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి..**

**-రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా రిటైర్మెంట్ అయినా టీచర్లకు రెండు లక్షలు ఆయాలకు ఒక లక్ష చొప్పున వెంటనే చెల్లించాలని డిమాండ్..**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 17 / మన వార్త జిల్లా ప్రతినిధి**

సోమవారం రోజు అంగన్వాడీ టీచర్లు మరియు ఆయాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు అంగన్వాడిల సమస్యను పరిష్కరించాలని కోరుతూ 17 , 18 తేదీలలో వంట వార్పు మహాధర్నాలో భాగంగా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అంగన్వాడి ఐసిడిఎస్ వ్యవస్థలో 50 సంవత్సరాల నుండి చిన్నపిల్లలకు విద్యాబుద్ధులు నేర్పుతూ గర్భిణీలకు పౌష్టికాహారం అందిస్తూ మాతా శిశు మరణాలను తగ్గించి దేశం ఆర్థిక అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్ సమస్యలు పరిష్కరించేది పోయి అంగన్వాడి వ్యవస్థని నిర్వీర్యం చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నం చేస్తున్నాయని , పీఎం శ్రీ పథకం ఎన్ ఈ పి నూతన జాతీయ విద్యా విధానం అమలు చేసి టీచర్లను హెల్పర్స్ ను ఇంటికి పంపియ్యడానికి ప్రయత్నాలు చేస్తున్నాయని దీనివల్ల ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసే చర్యలే దీని వల్ల అంగన్వాడీ కేంద్రంలో టీచర్ హెల్పర్ అందించే సేవను ప్రజలకు దూరం అవుతాయని , ఇవేవీ కాకుండా కేవలం ప్రజలకు ఇస్తే సరిపోతుందని ప్రభుత్వం చెప్పకనే చెబుతున్నది. వీటితో పాటు వచ్చే విద్యా సంవత్సరం నుండి రాష్ట్రంలో నూతన జాతీయ విద్యా విధానం చట్టం అమలు చేయాలని చూస్తున్నదని , అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బూరుగు స్వప్న సిలువేరు రమా కుమారిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలని చూస్తున్నది ఇవన్నీ అమలు జరిగితే రాష్ట్రంలో క్రమంగా ఐసిడిఎస్ బలహీనపడి శాశ్వతంగా మూతపడే ప్రమాదం ఉన్నది పేద ప్రజలతోపాటు అంగన్వాడీ టీచర్లు హెల్పర్స్ కు నష్టం కలిగించే ఈ నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని మొబైల్ అంగన్వాడి సెంటర్ రద్దుచేసి ఐసిడిఎస్ సేవలు పాత పద్ధతిలోనే కొనసాగించాలని ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలని పక్క భవనాలు మౌలిక వసతులను కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిద్ధమ్మ , సునీత , వసంత , ఉమా పద్మ , ప్రమీల , షాహిదా , రుక్మిణి కళ్యాణి , మంజుల , లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి...



**- వివిధ ప్రాంతాల ప్రజల నుండి 58 అర్జీలను స్వీకరణ..**

**-అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్..**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 17 / మన వార్త జిల్లా ప్రతినిధి**

వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ హనుమంతరావు , రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి లతో కలసి అర్జీలను స్వీకరించారు.సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 58 అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు.అందులో రెవిన్యూ శాఖ 34 , జిల్లా పంచాయతీ శాఖ 11, మున్సి పాలిటీ 3 , జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ 2 , సివిల్ సప్లైస్ 2 , దేవాదాయ శాఖ 2 , జిల్లా కో ఆపరేట్ , ఆర్ అండ్ బి , జిల్లా సంక్షేమ , లేబర్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయి. ప్రజావాణి అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్టేట్ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించి పరిష్కరించాలన్నారు. వివిధ శాఖలలో పెండింగ్ ఉన్న సంక్షేమ అభివృద్ధి పనుల పై సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి , జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి , వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సుజాతనగర్ మండల అఖిల భారత యువజన సమైక్య ఏఐవై ఎఫ్ నూతన మండల అధ్యక్ష, కార్యదర్శి ఏకగ్రీవ ఎన్నిక




**భద్రాది కొత్తగూడెంజిల్లా మార్చి 17 (మన వార్త ప్రతినిధి)** సుజాతనగర్ మండల్ సిపిఐ పార్టీ ఆఫీస్ నందు భుఖ్య రాజేష్ అధ్యక్షతన జరిగిన మొదటి మహాసభలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడిగా అజ్మీరా పవన్ కళ్యాణ్,కార్యదర్శిగా భూక్య రాజేష్ రాజేష్ రాథోడ్, ఉపాధ్యక్షులుగా వీర్ల నరేష్,సహాయ కార్యదర్శిగా పొడియాల నవీన్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా లావుడియా జబ్బార్, బండి నాగరాజు వారితోపాటు 11 మంది మండల కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## బిఆర్ఎస్ ఎమ్మెల్యేల దిష్టి బొమ్మ దగ్ధం



**జహీరాబాద్, మార్చి 17 (మన వార్తా):** జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రంలో యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలైన కేటీఆర్, జగదీష్ రెడ్డిల దిష్టి బొమ్మలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ ఇన్ చార్జి చంద్రశేఖర్ మాట్లాడుతూ శాసన సభాపతిని అగౌరవపరుస్తూ, బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్ ను అగౌరపరచడం సిగ్గు చేటాని అన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయడంతో పాటు, అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నరేష్ గౌడ్, ఐ ఎన్టియుసిఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాజ్ కుమార్, నియోజకవర్గ మహీళ అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్, ఖాజామీయ, గౌస్, ఇనాయత్, జయరాజ్, విష్ణువర్ధన్ రెడ్డి, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మరక్షణకు కరాటే ఎంతో దోహదపడుతుంది



**-దిగ్విజయంగా ముగిసిన రెండు రాష్ట్రాల కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు...**

**-బహుమతుల ప్రధానోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న,టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 17 (మన వార్త ప్రతినిధి):**కొత్తగూడెం () సామర్థ్యంలో ఆడపిల్లలకు అత్యంత అవసరంగా మారిన కరాట వారి ఆత్మ రక్షణకు ఎంతో దోహత పడుతుందని కరాట నేర్చుకున్న వారిలో మనోధైర్యం ఎక్కువగా పెరుగుతుందని టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు తెలిపారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉర్దూగర్ వేదికగా నిర్వహించిన రెండు రాష్ట్రాల కరాటే ఛాంపియన్షిప్ పోటీలు ఆదివారం అత్యంత ఘనంగా ముగిశాయి. బహుమతుల ప్రధానోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు మాట్లాడుతూ కరాటే ప్రాధాన్యత పెంచేందుకు టైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగిలి ఆధ్వర్యంలో జరుగుతున్న 15వ ద్విరాష్ట్ర కరాటే పోటీల్లో సుమారు 600 మంది విద్యార్థులు పాల్గొనడం ఎంతో శుభ పరిమాణం అన్నారు. దూర ప్రాంతానికి వచ్చిన క్రీడాకారులకు ఉచిత భోజన సదుపాయాన్ని కలగజేయటమే కాకుండా ఎలాంటి ఇబ్బంది జరగకుండా మౌలిక సదుపాయాలను సమకూర్చటం ఆనందం ఇచ్చిందన్నారు. రెండు రాష్ట్రాల నుంచి సుమారు 600 మంది క్రీడాకారులు పాల్గొని ఈ పోటీలను దిగ్విజయం చేయడం తెలంగాణ రాష్ట్రానికి వన్నెతెచ్చిందన్నారు. దూర ప్రాంతాల నుంచి క్రీడాకారులను తీసుకొచ్చేందుకు సంబంధిత కరాటే మాస్టర్లు తీసుకున్న చొరవ ఎంతో అభినందనీయమని అన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు సర్టిఫికెట్లతో పాటు వ్యక్తిగత మెమొంట్స్ మెడల్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నాగా సీతారాములు శాలువాతో సన్మానించి సత్కరించారు.

## అటల్ జి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి




**-బిజెపి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్..**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 17 / మన వార్త జిల్లా ప్రతినిధి**

భారత మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ అటల్ బిహారీ వాజ్ పాయ్ జి శత జయంతి ఉత్సవాల సందర్భంగా సోమవారం రోజు బిజెపి జిల్లా కార్యాలయంలో ఉత్సవాల జిల్లా కన్వీనర్ బడుగు జాంగిర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అటల్ బిహారీ శత జయంతి ఉత్సవాల ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఆకుల విజయ , బిజెపి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ లు పాల్గొని అటల్ బిహారీ వాజపేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రాంతంలో అటల్ జి జీవిత కాలంలో ఈ ప్రాంతంలో ఎక్కడెక్కడ సందర్శించారో..వారి జ్ఞాపకాలను సేకరిస్తూ , కవులు కళాకారులు మరియు ఆర్మీలో పని చేసినటువంటి వ్యక్తులను గుర్తించి కార్యక్రమంలో పాల్గొనే విధంగా చేయాలన్నారు. అటల్ జి దేశానికి ఎంతో సేవ చేశారని , ప్రధానిగా ప్రవేశపెట్టిన ప్రతి పథకం నిరు పేదలకు చేరిందని , ప్రధానమంత్రి గ్రామన సడక్ యోజన పేరుతో ప్రతి గ్రామ గ్రామానికి రోడ్లు , గ్రామ పంచాయతీ భవనాలు , స్వర్ణ చతుర్భుజి మెగా హైవేలు గ్రామాలు అభివృద్ధికి నోచుకున్నాయన్నారు. అటల్ జి ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం అనంతరం అటల్ జీతో కలిసి గతంలో పనిచేసిన వారిని కలవడంలో భాగంగా పులిమామిడి బాలకృష్ణా రెడ్డి , చందా ఈశ్వర్ గుప్తా , సుదగాని శ్రీశైలం , చందుపట్ల రాంగోపాల్రావు , రంగా రాములు కుటుంబ సభ్యులను వారి వారి ఇంటి దగ్గర కలిసి గత జ్ఞాపకాలు నెమర వేసుకొని సత్కారించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మండల పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా పోస్టులపై ఎన్ఎస్ యుఐ నాయకుడి ఫిర్యాదు




**శంకరపట్నం:మార్చి17(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

ఎన్ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆదేశాల మేరకు సోషల్ మీడియాలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై దుర్భాషలాడుతూ రేవంత్ పరిపాలనపై అసభ్యకరంగా సోషల్ మీడియాలో(రవి పులుసు ఎన్నారై బిఆర్ఎస్ యుకె) తన ట్విట్టర్ అకౌంట్ లో పోస్ట్ చేసిన వ్యక్తిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్ యుఐ శంకరపట్నం మండల అధ్యక్షుడు ఎండి అయాన్ సోమవారం కేశవపట్నం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఏఎస్ఐ సుధాకర్ కు ఫిర్యాదు పత్రం అందజేసినట్లు అయాన్ పేర్కొన్నారు.

## 10 వ తరగతి పరీక్షలుప్రశాంతంగా రాయండి 18 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హైమావతి




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 17 (మనవార్త ప్రతినిధి)**

కొత్తగూడెం ( ) 10వ తరగతి విద్యార్థులు భయం వీడి ప్రశాంతమైన మనసుతో పరీక్షలను బాగా రాయాలని 18వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హైమావతి సూచించారు. కొత్తగూడెం మున్సిపాలిటి మేదరబస్తి ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆమె పరీక్ష ప్యాడ్లు, జామెంట్రీ కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పదవ తరగతి పరీక్షలు ప్రతి విద్యార్థికి జీవితంలో ఓ మలుపు లాంటివని, పరీక్షలను విద్యార్థులు ఆత్మస్థైర్యంతో రాయాలన్నారు. పదో తరగతి పరీక్షలు చాలా విలువైనవని, ఉన్నత చదువుల కోసం పదోతరగతి ఉత్తీర్ణత అవ్వడం మొదటి మెట్టు అని, విద్యార్థులు భయాన్ని వీడి ప్రశాంతంగా, దైర్యంగా పరీక్షలు వ్రాయాలన్నారు. విద్యార్థులకు పాడ్స్, పెన్స్, పెన్సిల్స్ పంపిణీ చేసినందుకు గాను ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఫౌండర్ శ్రీకాంత్ బృందాన్ని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ ఫౌండేషన్ గౌతమ్, ఉడే, వరుణ్, మొయిన్, శశి, పాఠశాల సిబ్బంది, మరియు తదితరులు పాల్గొన్నారు.

# జీవో 64 రద్దు చేయాలని లేదంటే పోరాటం ఉధృతం చేస్తాం




**-జిల్లా కలెక్టర్ కనీస వేతనాలు గెజిట్ ప్రకారం చెల్లించేంతవరకు సమ్మెను కొనసాగిస్తాం...**

**-సీపీయం మండల కార్యదర్శి రామారావు...**

**భద్రాది కొత్తగూడెం జిల్లా మార్చి 17 (మనవార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కనీస వేతనాలు గెజిట్ ప్రకారం జీతాలు చెల్లించే వరకు నిరవధిక సమ్మె యదావిధిగా కొనసాగుతుందని సీపీయం మండల కార్యదర్శిమచ్చా రామారావు అన్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధం చేస్తున్న సమ్మెకు మద్ధతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జీతాలు తగ్గించే ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా డైలీ వేజ్ వర్కర్లు నిరవధిక సమ్మెను ప్రారంభించారని, ఉంజుపల్లి, పెద్దమ్మిడిసిలేరు, సత్యనారయణపురం, చర్ల బాలికలహాస్టల్ ఎదుట సమ్మె నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం గత 25 సంవత్సరాలుగా వర్కర్ల జీతాలు పొందుతున్నారని, ఇప్పుడు అర్ధాంతరంగా జీవో నెంబర్ 64 తీసుకొచ్చి రైల్వే వర్కర్ల జీతాలు తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవటం, డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ తీవ్రంగా ఖండించిందని, కార్మికుల వేతనాలు ఒక పైసా తగ్గినా సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బిల్లులు ఎస్ టీ వో కార్యాలయంలో తిరస్కరించడం తోటి డైలీ వర్కర్లు సమ్మెబాట పట్టారని, సెక్షను ఐటీడీఏ అధికారులు జోక్యం చేసుకొని ఎస్ టీ వో కార్యాలయంలో బిల్లులు పాస్ చేయించాలని డిమాండ్ చేశారు. జీవో 64 అమలు చేస్తే డైలీ వేజ్ వర్కర్ల జీతం రూ 26,220 నుండి రూ 11,700లు తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడైనా ప్రభుత్వాలు జీతాలు పెంచాలి గాని జీతాలు తగ్గించడం ఏమిటని ప్రశ్నించారు. ఉన్న జీతాన్ని యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీవో 64 రద్దు చేయాలని లేదంటే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్మికులకు నెలనెలా వేతనాలు చెల్లించాలని, చట్టబద్ధమైన సౌకర్యాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉదయం నుండి జిల్లా వ్యాప్తంగా అనేక ఆశ్రమం పాఠశాలలో హాస్టల్స్ లో సమ్మె ఉధృతంగా సాగుతుందని, ఈ నేపథ్యంలో అధికారులు డైలీ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ నాయకులతో విడతలవారీగా చర్చలు జరుపుతున్నారని, ఎస్ టీ వో కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం జీతాల బిల్లు పాస్ అయితేనే సమ్మె విరమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రమ్మ, సడాలమ్మ, రాము, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ చట్టం రాకముందే గ్రూపు 1 గ్రూప్ 2 గ్రూప్ 3 పరీక్షా ఫలితాలను

# ప్రకటించడానికి నిలిపివేయాలని డిమాండ్



**-ఎస్సీ చట్టం వచ్చే అంతవరకు ఎలాంటి ఉద్యోగ నియమాకాలు చేయకూడదని డిమాండ్ చేస్తూ గౌరవ సీఎం రేవంత్ రెడ్డి నిండు శాసనసభలో మాదిగలకు ఇచ్చిన మాట నిలుపుకోవాలని...**

**-డిమాండ్ చేసిన. ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాస్ మాదిగ...**

**భద్రాది కొత్తం గూడెం జిల్లా మార్చి 17 (మనవార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని, బస్టాండ్ సెంటర్లో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నాయకులు నిరాహార దీక్షలు గత ఏడు రోజులుగా చేయుచున్న కార్యక్రమంలో భాగంగా ఈరోజున రుద్రంపూర్ గౌతమ్ పూర్. ధన్బాద్ ఏరియాలకు సంబంధించినటువంటి మాదిగ కులస్తులు ఈ యొక్క మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపుమేరకు నిరాహార దీక్షలో కూర్చుని నిరసన కార్యక్రమాన్ని తెలియజేశారు, ఈ సందర్భంగా మాదిగలు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి మూడు దశాబ్దాలుగా చేయుచున్నటువంటి ఏబిసిడి వర్గీకరణను ఆగస్టు ఒకటో తారీకు ఆగస్టు 1వ తారీకుకోర్టు ఇచ్చిన తీర్పును అమలు పరచాలని, మాదిగలకు అన్యాయం చేయకూడదని విజ్ఞప్తి చేస్తున్నారు, మాదిగలకు అన్యాయం చేసి న్యాయపరంగా చట్టపరంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చినటువంటి రాజ్యాంగ ఫలితాలను సమన్యాయం జరగాలని 59 కులాలకు కూడా సమానంగా న్యాయం రావాలని, ఉద్దేశంతో చేయుచున్న పోరాటానికి మాదిగలంతా ఏకీభవిస్తూ జై మాదిగ అంటే జై జై మాదిగ, అంటారని మాదిగలు తలుచుకుంటే తెలంగాణ ప్రభుత్వంలో ఉన్నటువంటి రేవంత్ రెడ్డి గవర్నమెంట్ కు లక్షల డబ్బులు వేల గొంతులో సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించకుండా కుట్రపూరితంగా చేసి మాదిగల సత్తాను చాటకుండా నిర్బంధంగా దాన్ని నిలుపుదల చేసి మాదిగలకు మాయమాటలు చెబుతున్నటువంటి రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పే తరుణం ఆసన్నమైందని, మాదిగలు తెలియజేస్తూ ఉన్నారు, న్యాయపరంగా చట్టపరంగా మాకు రావాల్సిన వాటా మాకు ఇచ్చినట్లయితే మంగళ హారతులు పడతామని లేని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బంధపెడతామని, మాదిగని ముక్తకంఠంతో తెలియజేశారుఈ యొక్క కార్యక్రమంలో సలిగంటి బాబు మాదిగ,గూడెల్లి యాకయ్య మాదిగ, కుమార్మంద సంజీవరావు మాదిగ, కనుకుంట్ల రాజు మాదిగ, తాండ్ర విజయ్ కుమార్ మాదిగ, బండ కుమార్ మాదిగ, గాలి పెల్లి స్వామి మాదిగ,కొట్టే వెంకటస్వామి మాదిగ,కొవ్వూరి రాజేశ్వరరావు మాదిగ, ముత్యాల శ్రీనివాస్ మాదిగ,మారపల్లి వెంకట్ మాదిగ, బొడ్డు ఆదాం మాదిగ, తిందుర్తి సాయి మాదిగ, బుర్ర కోటేశ్వరరావు మాదిగ, బండ వెంకటస్వామి మాదిగ, జిల్లా పెల్లి భీమరాజు మాదిగ, అల్లి వేణు మాదిగ, మారపల్లి అంకుష్ మాదిగ,,ఈ యొక్క కార్యక్రమంలో సంఘీభావం తెలియచేసిన వారు దాసరి శ్రీనివాస్ ఎంఆర్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి,,గొల్లపల్లి దయానంద్,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పి నరసింహ రావు,బీసీ సంఘం నాయకులు ఎం నరసింహ రావు, తమ తమ సంఘీభావాన్ని తెలియజేశారు సాయంత్రం నాలుగు గంటలకు కుల పెద్దలు నిమ్మరసం అందజేసి ఈరోజు దీక్షను విరమింప చేశారు

# డైవర్ట్ రాజకీయాలు మానుకోవాలి...



**-కేటీఆర్ జగదీష్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన బిఆర్ఎస్ పార్టి నాయకులు...**

**వేములవాడ మార్చి 17 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

అసెంబ్లీలో గవర్నర్ కు ధన్యవాదాలు తెలిపే ప్రసంగంలో మహిళలకు 2500,500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామనీ,రైతు భరోసా 15000, రైతు కూలీలకు 12000,ఆటో కార్మికులకు 12000 ఇస్తున్నారా ఆనీ జగదీష్ రెడ్డి ప్రశ్నిస్తుండగా స్పికర్ కలగజేసుకుని మీరు సభ సంప్రదాయాలను పాటించడం లేదు. అనగా మరీ ఏలానో చెప్పండి ఆనీ జగదీష్ రెడ్డి అనగా గౌరవ శాసనసభ్యులు చాల మంది ఒక్కసారిగా లేచి క్షమాపణ చెప్పాలని అల్లరి చేస్తే ఆ సంధర్భం గా సభ మీది కాదు మీరు పెద్దలు గా ఆక్కడ కూర్చున్నారనీ సభ మనందరిది ఆనీ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు తప్పా స్పీకర్ ను అవమానించలేదని గుర్తు పెట్టుకోవాలనీ బిఆర్ఎస్ సినియర్ నాయకులు నిమ్మశెట్టి విజయ్,గోస్కుల రవీ ఆన్నారు.ఈ కాంగ్రెస్ నాయకులు దళితులను ఓటు బ్యాంక్ గా వాడుకోవడం,బిఆర్ఎస్ ను దళితుల నుండి దూరం చేయడానికి కోత్త డ్రామా తెరదించి వారి దిష్టి బోమ్మలను దహనం చేసిందని ఆన్నారు.అబద్ధపు హామీలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని వేములవాడ బిఆర్ఎస్ పార్టి పేర్కొంది. కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్ట్ రాజకీయాలు మానుకొని ప్రస్తుత పరిస్థితులు ఎలా ఉన్నాయి ప్రజలకు ఏం కావాలో తెలుసుకొని రాజకీయం చేయాలని సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ నిమ్మశేట్టి విజయ్ అన్నారు. అసెంబ్లీలో జరిగింది ఒకట్టైతే.. దానికి మరొకటి కలిపి దళిత స్పీకర్ను లెక్క చేయలేదని, దళితులంటే టిఆర్ఎస్ ప్రభుత్వానికి చిన్నచూపు ఆనీ ఇష్టం వచ్చినట్లు స్టేట్మెంట్లు ఇవ్వడం కాదని బిఆర్ఎస్ నాయకులు అన్నారు.రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టి దళితుల ఆత్మగౌరవం పెంచింది కెసిఆర్ ప్రభుత్వం ఆనీ అది ఒకసారి మీరు గుర్తు చేసుకోవాలన్నారు. ప్రపంచంలోనే ఎత్తైన 125 అడుగుల ఆంబేద్కర్ విగ్రహాన్ని కెసిఆర్ ప్రభుత్వం నిర్మిస్తే ఆ ఆడిటోరియాన్ని ప్రజలు సందర్శించకుండా పోలిస్ ఆంక్షలు విధించి దళితులను ఆవమానిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం ఆన్నారు. దళిత బిడ్డలు ఉన్నత చదువులు చదువుకోవడానికి ఆంబేద్కర్ ఓవరిసిస్ స్కాలర్ షిప్ 25 లక్షలు అందించింది కెసిఆర్ ప్రభుత్వం ఆనీ, కెటిఆర్ కి,జగదీష్ రెడ్డి గారికి సంబంధం లేనీ అంశంలో దిష్టిబొమ్మలను దగ్ధం చేసే విధానాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు కాంగ్రెస్ 100రోజుల్లో ఆమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీలు,420. హమీలు వెంటనే నేరవేర్చాలనీ లేని పక్షంలో నిరసన కార్యక్రమాలకు పూనుకొని కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎండగడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు,మాజీ కౌన్సిలర్లు నరాల శేఖర్,సిరిగిరి రామచందర్,గోలి మహేష్,జోగిని శంకర్,నీలం శేఖర్,మారం కుమార్,కందుల క్రాంతికుమార్,కుమ్మరి శ్రీనివాస్,కమలాకర్ రెడ్డి,నీరటి మల్లేశం,ముద్రకోల వెంకన్న,వెంకట్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,తిరుపతి,పసుల ఆంజీ,పర్వేజ్,ముత్త మహేశ్,నరేష్ పటేల్,సందీప్ రెడ్డి,జడల చిన్న శ్రీనివాస్,సుంకపాక రాజు,కోమిరె సాయి,కూరగాయాల శేఖర్,మంతె సందీప్,బోల్గం దేవరాజ్,గుడిసె దేవరాజు,కుమార్,గోపు మధు,ఆసద్,పందుల శ్రీనివాస్,హరిష్ తదితరులు పాల్గొన్నారు.


# రాజన్న ఆలయ పార్కింగ్ స్థలంలో భక్తులకు అన్నదానం



**వేములవాడ మార్చి 17 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

శివ కళ్యాణానికి చూసేందుకు భక్తులు వేములవాడ రాజన్న ఆలయానికి అధిక సంఖ్యలో వచ్చారు. దీంతో కళ్యాణం పూర్తయిన తర్వాత ఆలయ పార్కింగ్ స్థలంలో ఉచితంగా భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించి.. ఆకలి దప్పికలు తీర్చుకున్నారు. కన్నుల పండుగగా శివ కళ్యాణం జరిగిందని భక్తులు సంతోషం వ్యక్తం చేస్తూ తెలిపారు. ఆలయం భక్తులతో సందడిగా మారింది.సుమారు 50వేల మంది భక్తజనం కోసం అన్నదానం ఏర్పాటు చేసిన్నట్లు ఈఓ వినోద్ మీడియాకు తెలిపారు.

# తండ్రి ఇద్దరు పిల్లలు అదృశ్యం



**జహీరాబాద్, మార్చి 17 (మన వార్తా):** తండ్రి, కొడుకు, కూతురు కనిపించడం లేదని చిరాగ్ పల్లి పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేశారు. జహీరాబాద్ శాసనసభ నియోజకవర్గం పర్వతా పూర్ గ్రామ నివసులైన గురడి గోపాల్ రెడ్డి తండ్రి సంగారెడ్డి (38), కొడుకు గురడి సాత్విక్ రెడ్డి, కూతురు తనుష రెడ్డి లు కలిసి ఈ సంవత్సరం జనవరి 17 న సంగారెడ్డి కి వెళ్లి తిరిగి రాలేదని గోపాల్ రెడ్డి తల్లి గురడి శోభమ్మ పిర్యాదు చేసినట్లు చిరాగ్ పల్లి ఎస్ ఐ రాజేందర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఫిర్యాదు స్వీకరించి మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**శంకరపట్నం:మార్చి 17(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం తాడికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దుర్గపు తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు పెన్నులు పెన్సిల్ లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ హాజరై మాట్లాడారు.. పదో తరగతి పరీక్షలు ప్రతి విద్యార్థికి జీవితంలో ఓ మలుపు లాంటివని,పరీక్షలను విద్యార్థులు ఆత్మస్థైర్యంతో రాయాలన్నారు. ఉన్నత చదువుల కోసం పదో తరగతి ఉత్తీర్ణత అవ్వడం మొదటి మెట్టు అని, విద్యార్థులు భయాన్ని వీడి ప్రశాంతంగా ధైర్యంగా పరీక్షలు రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి లక్ష్మీనారాయణ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆడెపు అజయ్,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ కాలనీసమస్యలపరిష్కారానికి కృషి



**మార్చి 17 మన వార్త ప్రతినిధి**

**-భగత్ సింగ్ కాలనీ కమిటీ అధ్యక్షులు ఎముక జంగయ్య..**

కల్వకుర్తి పట్టణంలోని విద్యానగర్ భగత్ సింగ్ కాలనీ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని నూతన కమిటీ అధ్యక్షులు ఎముక జంగయ్య అన్నారు. సోమవారం భగత్ సింగ్ కాలనీ సమస్యల పరిష్కారానికి కాలనీవాసులు అందరు కలిసి సమావేశం నిర్వహించి, నూతన అధ్యక్షుడిని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కాలనీ అధ్యక్షుడు ఎముక జంగయ్య మాట్లాడుతూ కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటు, మిషన్ భగీరథ వాటర్, అండర్ డ్రైనేజ్, రోడ్లు, పార్కుల సుందరీకరణ తదితర సమస్యలు ఉన్నాయని తెలిపారు. ఐక్యమత్యం , అందరి సహకారంతో కాలనీ సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధుల సహకారంతో ముందుకు సాగడంతో పాటు కాలనీ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతామని ఆయన తెలిపారు.ప్రధాన కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి సమన్వయంతో సమిష్టిగా కృషి చేస్తే అభివృద్ధి పథంలో ముందంజలో ఉండవచ్చుని, కల్వకుర్తి పట్టణానికి భగత్ సింగ్ కాలనీ నీ ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుకునేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా తోడ్పాటు అందించాలని ఆయన కోరారు. కమిటీ ఎన్నిక అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ అధ్యక్ష కార్యదర్శులతో పాటు కార్యవర్గ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు. భగత్ సింగ్ కాలనీ నూతన కమిటీ ఎన్నిక భగత్ సింగ్ కాలనీ గౌరవాధ్యక్షులుగాజయప్రసాద్,అధ్యక్షులుగా ఎముక జంగయ్య, ప్రధాన కార్యదర్శిగా గోపాల్, కోశాధికారిగా నాగభూషణ్, ఉపాధ్యక్షులుగాలింగారెడ్డి,జగదీష్, గౌరవ సలహాదారునిగా శంకర్ నాయక్,కార్యదర్శులుగా రాజు,మహేష్,చంద్రశేఖర్,అమర్‌నాథ్ రెడ్డి,సాయిబాబు,పరిపూర్ణాచారి, లక్ష్మారెడ్డి,సలహాదారులుగా గోపాల్ రెడ్డి, ఏపిఎం. శ్రీనివాసులు, సుల్తాన్, ప్రచార కార్యదర్శిగా బాలయ్య, సోషల్ మీడియా ఇంచార్జ్ గా విఐపి. శివ, లా ఆర్డర్ కార్యదర్శిగా గౌతమ్,కార్యవర్గ సభ్యులుగా జోగిరెడ్డి, వెంకట రామకృష్ణ, రాజు,బాలరాజు,చిరంజీవి,తిరుపతయ్య తధితరులు పాల్గొన్నారు.

# సర్వే నెంబర్ 178 ప్రభుత్వ భూమిలో ఇల్లు లేని పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి



**-పేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలి..**

**-సర్వే నెంబర్ 30 31 భూములలో అర్ధరాత్రి మట్టి మాఫియా వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి..**

**-ఎంఆర్ఓ ఆర్డీవో కలెక్టర్ కు వినతి పత్రాల సమర్పణ..**

**-సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 17 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీ నగర్ మండలం రాయరావుపేట లోని సర్వే నెంబర్ 178 ప్రభుత్వ భూమిలో అదే గ్రామానికి చెందిన ఇంటి జాగా లేని పేదలకు ఇంటి స్థలం కేటాయించి..ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణం చేయాలని అదేవిధంగా రాయరావుపేట లోని సర్వే నెంబర్ 30 , 31 భూమిలో అర్ధరాత్రి మట్టిని తొవ్వుకెళ్ళుతున్న మట్టి మాఫియా వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ 1999లో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు రాయరావుపేట లోని సర్వే నెంబరు 178 లో పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చారు. మౌలిక సదుపాయాలు ప్రభుత్వం ఏర్పాటు చేయక పోవడంతో అప్పుడు ఇండ్ల నిర్మాణం చేపట్టలేకపోయారు. అప్పటినుండి అధికారులకు , ప్రజా ప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా సమస్య పరిష్కారం కానందున 2021లో టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు అధికారులు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి గుడిసెలు వేద్దామని అనుకున్న సమయంలో భువనగిరి మాజీ శాసనసభ్యులు ఫైళ్ల శేఖర్ రెడ్డి అక్కడ పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేసి ఇస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం ఇట్టి స్థలంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేస్తామని బోర్డును కూడా పెట్టారు. బీబీనగర్ మండలం రాయరావు పేటలోని సర్వే నెంబర్ 30 , 31 భూములలో అర్ధరాత్రి మట్టిని తోవ్వుకెళ్ళుతున్న మట్టి మాఫియా పై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాల క్రితం పై సర్వే నెంబర్లలో రాయరావుపేట , జమీలాపేట గ్రామాలకు చెందిన ఆరుగురు గొర్ల కాపరులకు గొర్రెలు , మేకలు మేపుకోవడం కోసం పట్టాలిచ్చిందని గుర్తు చేశారు. ఎందుకంటే అంతకు గంట ముందు శ్రీనివాస్ జరుగుతున్న విషయాన్ని ఎమ్మార్వో తో మాట్లాడాడు. మీరు వెళ్లి అడ్డుకోండి పోలీసులకు ఫోన్ చేశాను , పోలీస్ వెహికల్ వస్తుందని చెప్పారు. తీరా అక్కడికి వెళ్లి మట్టి లారీలను ఆపి వారితో వాగ్వివాదం జరుగుతున్న సమయంలో ఫోన్ చేసినప్పుడు ఎమ్మార్వో స్పందించలేదన్నారు. ఎమ్మార్వో చెప్పినట్లుగా పోలీస్ వెహికల్ రాలేదని అన్నారు. రెండు మీటర్ల లోతుకు పైగా మట్టి మాఫియా మట్టిని తొవ్వుకొని పోయిందన్నారు. ఇదంతా జరుగుతుంటే రెవెన్యూ డిపార్ట్మెంట్ గాని , పోలీస్ డిపార్ట్మెంట్ గాని , మైనింగ్ డిపార్ట్మెంట్ గాని పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని మట్టి మాఫియా ఆగడాలను అరికట్టాలని , మట్టి తవ్వకాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ , మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఒవల్దాస్ సతీష్ , బండ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శివ కళ్యాణ మహోత్సవం



**-వేలాదిమంది భక్తుల సమక్షంలో వైభవంగా ముగిసిన శివ కళ్యాణం...**

**వేములవాడ మార్చి 17 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారల దివ్య కళ్యాణం అంగరంగా వైభవంగా కన్నుల పండువగా జరిగింది. వరుడు శ్రీ రాజరాజేశ్వర స్వామి, వధువు పార్వతి దేవి అమ్మవారిని మేళా తాళలలో చైర్మన్ చాంబర్ ముందు ఏర్పాటుచేసిన ప్రత్యేక కళ్యాణ వేదిక వద్ద వరకు ఎదుర్కొన్నారు. వరుని తరుపున ఆలయ ఈఓ వధువు తరుపున అర్చకులు పెళ్లి పెద్దలుగా వ్యవహరించగా, వరకట్నంగా 551 కోట్లు చెల్లిస్తామన్నారు. కన్యాదాతలుగా ఈశ్వర గారి సురేష్ నాగలక్ష్మి దంపతులు వ్యవహరించారు. అంతకుముందు ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు నమిలకొండ ఉమేష్ శర్మ అధ్వర్యంలో అభిజిత్ లగ్న మూహుర్తమున ఉదయం 10 .55 నిమిషాల నుండి 12.05 నిమిషాల వరకు వేద మంత్రోచ్చారలతో శ్రీ స్వామి వారి కళ్యాణం ఘనంగా జరిపించారు. మరో వైపు శ్రీ స్వామి వారి కళ్యాణం జరుగుతుండగా శివ పార్వతులు ఒకరిపై ఒకరు తలంబ్రాలు పోసుకోని శివుడిని పెళ్లాడినట్లు స్మరించుకున్నారు. శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారల దివ్య కళ్యాణ మహోత్సవం కు శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం తరుపున ఆలయ ఈవో వినోద్ , మున్సిపల్ కమిషనర్ అన్వేష్, అధికారులు మున్సిపల్ ఆఫీస్ నుండి మేళా తాళల మధ్య ఆలయంకు చేరుకుని స్వామి వారల కళ్యాణంకు పట్టు వస్త్రాలు సమర్పించారు. శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారల దివ్య కళ్యాణం తిలకించడానికి రాష్ట్రం నలుమూలల నుండి వేలాది గా భక్తులు శివపార్వుతులు తరలివచ్చారు. దీంతో రాజన్న ఆలయంతో పాటు ఆలయ పరిసరాలు భక్తులతో నిండిపోయింది. దాదాపు 2 గంటల పాటు జరిగిన కళ్యాణాన్ని భక్తులు అసక్తిగా తిలకించారు. ప్రధానంగా కళ్యాణం జరిగేటప్పుడు శివ పార్వతులు చేతి లో త్రిశూలను కదలిస్తూ, ఒకరిపై ఒకరు తలంబ్రాలు పోసుకుని తమ భక్తి పారవశ్యాన్ని చాటుకున్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం



**-గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 18 ఫిర్యాదులు స్వీకరణ:జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే ఐపీఎస్.....**

**రాజన్న సిరిసిల్ల మార్చి 17 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే ఐపీఎస్. తెలిపారు.సోమవారం రోజున నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 18 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# డిప్యూటీ తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన పార్థసారథి



**శంకరపట్నం:మార్చి17(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండల నూతన డిప్యూటీ తహాసిల్దార్ గా కట్ట పార్థసారథి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు ఇక్కడ పనిచేసిన డిప్యూటీ తహాసిల్దార్ మల్లేశం ఏసీబీ అధికారులకు పట్టు పడడంతో సస్పెండ్ చేశారు. ఇల్లంతకుంట మండలం నుండి శంకరపట్నం మండలం డిప్యూటీ తహసిల్దార్ గా కట్ట పార్థసారథి సోమవారం బాధ్యతలు చేపట్టగా కార్యాలయ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజావాణిలో చింతలపల్లి దళిత రైతులు



**- చింతలపల్లి గ్రామ ఎస్సీ మాదిగ రైతులకు న్యాయం చేయాలని కలెక్టర్ కు వినతి అందజేశారు...**

**-రైతులందరికీ లేవోణీ పట్టా కలదు...**

**ఎల్కతుర్తి మార్చి17( మనవార్త ప్రతినిధి)**

ఈరోజు ఉదయం ప్రజావాణిలో ఎలుకతుర్తి మండలంలోని చింతలపల్లి గ్రామంలో దళితుల భూములను బాసర ఐఐటి కాలేజీ నిర్మాణం పేరుతో ప్రభుత్వం బలవంతంగా తీసుకోవడంను ఖండిస్తూ ఇట్టి విషయంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ను కలిసి పట్టా అయినా దళితుల భూములను తీసుకోవద్దని ప్రభుత్వానికి కావాల్సిన అంత ప్రభుత్వ భూమి ఉన్నచోటు నుండి భూమిని తీసుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జాతి నేతలు మంద కుమార్ మాదిగ ,వేల్పుల సూరన్నకాపు ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జన్ను దినేష్ మాదిగ ,ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జిల్లా ఇంచార్జ్ మంద రాజు మాదిగ ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ ,మాదిగ యువసేన జాతీయ నాయకులు. చాతల్ల శివ మాదిగ ,ఎమ్మార్పీఎస్ ఎలుకతుర్తి మండల ప్రధాన కార్యదర్శి:అడ్డూరి అనిల్ మాదిగ. మరియు. చింతలపల్లి గ్రామా ప్రజలు : బొంకురి సాంబయ్య ,బొంకురి అశోక్ ,అడ్డూరి రమేష్ ,బొంకురి సదానందం ,చింతలపల్లి గ్రామ పెద్దలు :బొంకూరి రాధా ,అడ్డూరి భాగ్య ,చిలుముల శైలజ ,బొంకూరి కోరమ్మ ,అడ్డూరి మంజుల మరియు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలి



**-ప్రజావాణి లో కలెక్టర్ నందీప్ కుమార్..**

**-మొత్తం 113 దరఖాస్తుల రాక..**

**రాజన్న సిరిసిల్ల, మార్చి 17 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

ప్రజావాణిలో వచ్చే అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియం లో సోమవారం ప్రజావాణి నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులను కలెక్టర్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అర్జీలు తీసుకుని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రెవెన్యూ శాఖకు 49, సిరిసిల్ల మున్సిపల్ కు 11, ఉపాధి కల్పన శాఖకు 6, జిల్లా సంక్షేమ అధికారికి 5, విద్యాశాఖ కు 4, సర్వే శాఖ, చందుర్తి ఎంపీడీఓ కార్యాలయం, ఎస్డిసీకి మూడు చొప్పున,నీటి పారుదల శాఖ, వేములవాడ మున్సిపల్, సెస్ కార్యాలయానికి రెండు చొప్పున, కార్మిక శాఖ, ఇంటర్మీడియట్ శాఖ, రిజిస్ట్రేషన్ శాఖ, అటవీ శాఖ, ఎస్పీ ఆఫీస్, ఎస్సీ కార్పొరేషన్, ఎంపీడీవో ముస్తాబాద్, కోనరావుపేట, గిరిజన అభివృద్ధిశాఖ, జిల్లా వైద్యాధికారి, డీపీఆర్ఈ, డీఎం ఆర్టీసీ సిరిసిల్ల, ఈడీఎం, హాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్, జిల్లా పంచాయతీ అధికారి, దేవాదాయ శాఖ, ఎక్సైజ్ శాఖకు ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 113 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ప్రజావాణిలో డీఆర్డీఓ శేషాద్రి, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంటలు ఎండిపోతున్న పట్టించుకోరా



**-15వ రోజు రైతుల రిలే నిరాహార దీక్ష...**

**ఇల్లంతకుంట మార్చి 17 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**

ఇల్లంతకుంట మండలంలోని పెద్ద లింగాపూర్ గ్రామంలో 11/6 కాలువ అసంపూర్తి పనులకు సంబంధించిన 15వ రోజు రిలే నిరాహార దీక్షకు మద్దతు ఇవ్వడానికి బీజేపీ ఇల్లంతకుంట మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ బీజేపీ తంగళ్ళపల్లి మండల అధ్యక్షులు వెన్నమనేని శ్రీధర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్ద లింగాపూర్ గ్రామంలో ఎండిన పంట పొలం వరి పొలం వద్దకు వెళ్లి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలేశ్వరం ప్యాకేజీ 11/6 కాలువ నిర్మాణంలో భాగంగా భూసేకరణ చేసి నిర్లక్ష్యంగా విడిచిపెట్టడం మూలంగా ఇల్లంతకుంట మండలంలోని నాలుగు గ్రామాలు మరియు తంగళ్ళపల్లి మండలంలోని ఎనిమిది గ్రామాల రైతులకు నీరు వస్తుంది ఈ కాలువ నిర్మాణం పూర్తి చేసినట్లయితే ఈ 12 గ్రామాల్లోని సుమారుగా 9500 ఎకరాల వ్యవసాయ భూమి సస్యశ్యామలవుతుందని ప్యాకేజీలో భాగంగా రైతులకు సంఘీభావం తెలిపి సంపూర్ణ మద్దతులు ప్రకటించడం జరిగింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారికి కాలేశ్వరం ప్యాకేజీ 11/6 ప్యాకేజీ నిర్మాణ పనులకు వెంటనే పూర్తి చేయాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. కెనాల్ పూర్తి చేసి ఉంటే రైతుల యొక్క పొలాలు పొట్ట దశలో ఎండిపోయే పరిస్థితి ఉండేది కాదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న మహిళా రైతులు కన్నీరు మున్నీరు గా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కాలువ సమస్య రెండు నియోజకవర్గాలకు సంబంధించిన విషయం కావడం వల్ల ఏ ఎమ్మెల్యే కూడా పట్టించుకోవడం లేదు ఎందుకంటే ఇప్పటివరకు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మరియు సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ కు గాని ఎలాంటి స్పందన లేదు. ఇప్పుడున్న ప్రభుత్వం కావాలని ఒక కక్ష సాధింపు చర్యగా పనిని పెండింగ్ పెడుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇలాగే వ్యవహరిస్తే రానున్న కాలంలో రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పొన్నం కృష్ణ కుడుముల శ్రీహరి మారవేణి రాజు మరియు రైతులు పాల్గొన్నారు.

# జెర్సీ కంపెనీ తో జర జాగ్రత్త...

**మార్చి 17 మన వార్తా ప్రతినిధి**

**-లక్ష్మీనరసింహా మిల్క్ సెంటర్ వారితో జాగ్రత్త...**

నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో శీతల పానీయాల తో పాటు పాలు, పెరుగు , ఐస్ క్రీమ్ జెర్సీ కంపెనీకి సంబంధించిన వివిధరకాల వస్తువులను స్థానిక సిల్వర్ జూబ్లీ క్లబ్ ఎదురుగా ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహమిల్క్ సెంటర్ ఐస్ క్రీమ్ పార్లర్ వారితో జాగ్రత్తగా ఉండాలని వారి మోసానికి బలైన ఓ వినియోదారుడు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆ వినియోగదారుడు మాట్లాడుతూ అమెజాన్ యూపీఐ ద్వారా ఖాతా నెంబర్ 110231371275 నుండి 270 రూపాయలు శనివారం సాయంత్రం 6 గంటలకు 01 నిమిషానికి తేనేటి మహేష్ రెడ్డి 8019076220 ఐస్ క్రీమ్ పార్లర్ వారికి యూపీఐ లావాదేవీలు జరిపారు. రిఫరెన్స్ ఐడి నెంబర్ 507421662636 ద్వారా వినియోగదారుల నుండి చెల్లించినట్లు మెసేజ్ రాగా బెనిఫిషర్ మాత్రం నా అకౌంట్ కి రాలేదని వారించారు. స్క్రీన్ షాట్, చూపించిన మీ అకౌంట్లో కాదు నా అకౌంట్లో చూపించమని, యాప్ కు సంబంధించిన పాస్వర్డ్ తెలుపకుండా దాచుంచి మాకు రాలేదని మాకు ఎలాంటి సంబంధం లేదని మాకు చాలా పని ఒత్తిడి ఉంటుందని, మాకు సమయం లేదని, వినియోగదారుని పట్టించుకోకుండా ఉండడంతో అతను తనకు జరిగిన మోసపూరితమైన చర్యను సామాన్య మాధ్యమాల ద్వారా ప్రచారం చేయడంతో కంగుతిన్న జెర్సీ విక్రయదారుడు రాత్రి 10 గంటల తర్వాత చరవాణి నుండి వినియోగదారునికి సంప్రదిస్తూ మీరు సామాన్య మాధ్యమాలలో ఎలా ప్రచారం చేస్తారని గద్దిస్తూ మీరు మా దుకాణం దగ్గర కు రావాలని డిమాండ్ చేస్తూ మా అకౌంట్లోకి డబ్బులు రానిది వస్తువు ఎలా ఇవ్వాలని భయభ్రాంతులకు గురి చేశారని తెలిపారు. కాగా శనివారం బ్యాంకు సమయం మించి పోవడంతో ఆదివారం సెలవు కావడంతో వినియోగదారుడు బ్యాంకు వద్దకు వెళ్లడానికి వీలు కాకపోవడంతో సోమవారం ఖాతా ఉన్న బ్యాంకు వద్దకు వెళ్లి విచారించగా ఖాతా నెంబర్ 34592773029 ఐఎఫ్సి కోడ్ ఎస్ బి ఐ ఎన్ 006222 , రిఫరెన్స్ నెంబర్ 507421772636 ద్వారా మార్చి 15 న 270 రూపాయలు, తేనేటి మహేష్ రెడ్డి ఖాతాలో జమ అయినట్టు కార్యాలయ సిబ్బంది తెలిపారు. ఉద్దేశపూర్వకంగానే జెర్సీ విక్రయ కేంద్రం వారు ఈ ఆర్థిక మోసాలకు పాల్పడుతున్నట్లు తేలిందని వినియోగదారుడు పేర్కొన్నారు. ఇట్టి విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో, మండల , జిల్లా పరిపాలన అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని అదేవిధంగా మునిసిపాలిటీ అధికారులకు వారికి ఇచ్చిన వ్యాపార లైసెన్సును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా హైదరాబాదు, సోమాజిగూడ క్రీమ్ లైన్ డైరీ ప్రొడక్ట్స్ లిమిటెడ్ వారి దృష్టి కీ తీసుకువెళ్తానని, తనలా ఏ వినియోగదారుడు మోసపోకుండా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. మొత్తం మీద స్థానిక జెర్సీతో జర జాగ్రత్తగా ఉండాలని ఆయన తెలిపారు.

# నాచగిరి దేవస్థానంలో హుండీ లెక్కింపు



**వర్గల్ మార్చి 17, (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం నాచగిరి శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానం నాచారం గుట్ట, సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు ఉండి లెక్కింపు ప్రారంభమైంది ఇందులో భాగంగా పి విజయలక్ష్మి ఇన్స్పెక్టర్ ఎండోమెంట్స్, సిద్దిపేట పర్యవేక్షణలో హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది 88 రోజులకు గాను రూపాయలు 15,42,922/- ఆదాయం సమకూరిందని కార్యనిర్వాహణాధికారి శ్రీ పి. విశ్వనాథ శర్మ తెలిపారు, ఇట్టి రూపాయలను టీజీ బ్యాంక్, నాచారం గుట్ట నందు జమ చేయడం జరిగింది, హుండీ లెక్కింపు కార్యక్రమంలో భ్రమరాంబికా సేవాసమితి హైదరాబాద్ మరియు శివకేశవ స్వచ్ఛంద సంస్థ సభ్యులు, సిబ్బంది సుధాకర్ నరేందర్, గౌడ్ ,పాండు అర్చకులు కృష్ణమాచారి మొదలగువారు పాల్గొన్నారు.

# ఎంపీ రఘునందన్ రావును సన్మానించిన నాయిని సందీప్



**గజ్వేల్ మార్చు 17(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఎంపీ రఘునందన్ రావును సన్మానించిన గజ్వేల్ బిజెపి నాయకుడు నాయని సందీప్ అనంతరం నాయిని సందీప్ మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు గజ్వేల్ పర్యటనకు వచ్చిన సందర్భంగా మా ఇంటికి వచ్చి తేనేటి విందు స్వీకరించడం జరిగిందని ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించడం సంతోషంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్, సీనియర్ నాయకులు కప్పర ప్రసాద్ రావు, మనోహర్ యాదవ్,స్వామి, తదితరులు పాల్గొన్నారు

# అమ్మ నాన్న అనాథ సేవ ట్రస్ట్ ఓల్టేజ్ హోమ్ విరాళం




**-అందజేసిన చిక్కుడు కుటుంబ సభ్యులు...**

**గజ్వేల్ మార్చి 17( మన వార్త ప్రతినిధి జీ మురళి)**

అమ్మ నాన్న అనాథ సేవ ట్రస్ట్ ఓల్టేజ్ హోమ్ మేడ్చల్ వారు ఆదివారం మేనేజర్ శివకుమార్ గజ్వేల్ లో కి రావడంతో చిక్కుడు కుటుంబ సభ్యులు కలిసి వారికి మా కుటుంబ తరుపున అనాథ పిల్లలకు రెండూ రోజులకు సరిపడ బోజనాలు కావలసిన ఆహారా పదార్థాలకు సరిపడ ఖర్చులకు 8,500 రూపాయలు సహాయం అందజేసిన చిక్కుడు రాములు,చిక్కుడు లక్ష్మి , చిక్కుడు రాజు లాస్య ,చిక్కుడు ప్రవీణ్ అనుష, చరణ్, జన్విక, సంయుక్త, అభినదు, బంధు మిత్రులలు పాల్గొన్నారు.


# దర్గాను సందర్శించిన సబ్బని వెంకట్..



**జమ్మికుంట మార్చి 17( మన వార్త ప్రతినిధి):**

బిజిగిరి షరీఫ్ దర్గాను సామాజికవేత్త వెంకట్ దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అత్యంత ప్రసిద్ధిగాంచిన జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ లోని హజ్రత్ సయ్యద్ ఇంకెషావలి అలీ దర్గా ను సామాజికవేత్త జన్పాక్ట్ కంపెనీ వైస్ చైర్మన్ సబ్బని వెంకట్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ ఘన స్వాగతం పలికి మత గురువు మహమ్మద్ యాసిన్ తో ప్రత్యేకమైన ఫాతిహా ఖానీ(ప్రత్యేక పూజ) జరిపించారు. అనంతరం దర్గా కమిటీ వారు అభివృద్ధి కొరకు పలు పనులను సబ్బని వెంకట్ దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించి 50 బస్తాల సిమెంటును అందజేశారు. అంతేకాకుండా భవిష్యత్తులో బిజిగిరి షరీఫ్ దర్గా అభివృద్ధి కొరకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అధ్యక్షులు మహ్మద్ ఇక్బాల్ ఆధ్వర్యంలో సబ్బని వెంకట్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన వెంట బిజిగిరి షరీఫ్ గ్రామ ప్రజలు, ముస్లిం సోదరులు తదితరులు ఉన్నారు.

## పద్మ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం...



**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 17 / మన వార్త జిల్లా ప్రతినిధి**

వివిధ రంగాల్లో సేవలందించిన ప్రతిభావంతులకు ప్రదానం చేసే దేశ అత్యున్నత పౌర పురస్కారాలు 'పద్మ' అవార్డ్స్ కోసం కేంద్ర ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానించింది. 2026 సంవత్సరానికి సంబంధించిన పద్మ అవార్డుల కోసం నామినేషన్ల ప్రక్రియను ప్రారంభించింది. అర్హత ఉన్నవారు జులై 31 లోగా నామినేషన్లు , సిఫార్సులు రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్లో అప్లోడ్ చేయాలని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. దేశంలోని రెండు అత్యున్నత పౌరపురస్కారాలైన భారతరత్న , పద్మ అవార్డులను కేంద్ర ప్రభుత్వం 1954లో ప్రారంభించింది. భారత్ తో పాటు వివిధ దేశాలకు చెందిన వారికి సైతం అవార్డులను కేంద్రం ప్రకటిస్తుంది. వివిధ రంగాల్లో ప్రతిష్ఠాత్మక , అసాధారణ సేవలు అందించినందుకు అవార్డులతో సత్కరిస్తుంది. ఈ అవార్డులను ఏటా గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటిస్తుండగా.. మార్చి , ఏప్రిల్ లో రాష్ట్ర పతి చేతులమీదుగా అందజేయనున్నారు.

## ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి



**-అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు...**

**ములుగు మార్చి 17 మనవార్త**

ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు అధికారులకు ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 19 పిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణి కి సంబంధించిన భూ సమస్యలు, ఇందిరమ్మ ఇండ్లు, ఉద్యోగ ఉపాధి, ఆసరా పెన్షన్లు, ఇతర శాఖలకు సంబంధించిన సమస్యల పై దరఖాస్తులు సమర్పించారని తెలిపారు.ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న విత్తన రీప్రజెంటేటివ్స్, ఆర్గనైజర్లతో సమావేశం




**వాజేడు మార్చి 17 మనవార్త**

సోమవారం కలెక్టరేట్ విడియో సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము మొదటి విడత గా మొక్కజొన్న విత్తన ఉత్పత్తికి సంబంధించిన కంపెనీల యొక్క రిప్రజెంటేటివ్స్, ఆర్గనైజర్లు, రైతు ప్రతినిధులతో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్ తొ కలిసి ఆర్డిఓ వెంకటేష్ సమావేశం నిర్వహించడం జరిగింది.ఇట్టి సమావేశంలో కంపెనీలు సింజంట,బేయర్ కంపెనీ దిగుబడి వ్యత్యాసంకి మొత్తము నష్టపరిహారం ఇవ్వడానికి సూత్రపాయంగా అంగీకరించారు.అదేవిధంగా రైతు ప్రతినిధులు అదనంగా నష్టపరిహారం ఇవ్వాలని కోరినారు.ఇట్టి నివేదికని ప్రభుత్వానికి సమర్పించిన తర్వాత నాలుగైదు రోజుల్లో ఒక నిర్ణయం తీసుకొని నష్టపరిహారము నేరుగా రైతుల అకౌంట్లో జమ చేయుట కొరకు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

## క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు



**వాజేడు మార్చి 17 మనవార్త**

ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ప్రగల్లపల్లిలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాలరావు,జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ చంద్రకాంత్ వారి ఆదేశాలతో ప్రగల్లపల్లి వైద్యాధికారి గ్యానస ఆధ్వర్యంలో క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు మధుమేహం,పాత వ్యక్తులు,అనుమానితుల వారి గ్రామంలో ఆరోగ్యం మందిర్ వచ్చి నిర్ధారణ పరీక్షలు కొరకు తెమడ సేకరించి వెంకటాపురం ల్యాబ్ కు తీసుకు వెళ్ళటం జరిగింది.కార్యక్రమంలో వైద్య అధికారి గ్యానస, వైద్య సిబ్బంది వెంకటేశ్వరావు, రజనీకాంత్, కోటిరెడ్డి, కన్యాకుమారి,రాజేశ్వరి
గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

### శంకర పౌండేషన్ అధ్యక్షురాలు జె సుధారాణి పులిహోర

## పంపిణీ తన అభిమానాన్ని చాటుకున్నారు....



**వేములవాడ మార్చి 17 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

సోమవారం రోజున బొల్లారం బస్తీ ఆల్వాల్ లో వృద్ధులకు, మతిస్థిమితం లేని వాళ్లకు, వికలాంగులకు తన శంకర పౌండేషన్ తరుపున ఎంతోమందికి ఆర్థికంగా ఉన్నా వాళ్లకు ఆకలిగా ఉన్న వాళ్లకు కష్టాల్లో ఉన్న వాళ్లకు తన ఫౌండేషన్ సేవలందిస్తున్నారు. అన్నారు సుధారాణి సోమవారం రోజున బొల్లారంలో పులిహోర పంపిణీ చేశారు.చేసే పని ప్రతి పేదోడి కోసమే దేవుడు కనిపించిన కనిపించక పోయినా దండం పెట్టిన పెట్టక పోయిన పేదోడు కనిపిస్తే అన్నం పెట్టండి అని గొప్ప మనసుతో అంటున్నా సుధారాణి.శంకర పౌండేషన్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, తదితర దేశాల్లో శ్రీ శంకర ఫౌండేషన్ ఎవరి కష్టం వచ్చినా ఫౌండేషన్ ఉంది అని సుధారాణి అంటున్నారు.

### రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోరుతూ ధర్నాలో భాగంగా ఐసిడిఎస్

## ప్రాజెక్టు కొత్తగూడెం అర్బన్ ప్రాజెక్టు ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 17 ( మనవార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోరుతూ,కొత్తగూడెం అర్బన్ ప్రాజెక్ట్ ఎదుట ధర్నా నిర్వహించి ప్రాజెక్టు సిడిపిఓ కి వేతనాలు ఒకటవ తేదీన చెల్లించాలని ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసే పిఎం శ్రీ పథకం. ఎన్ఈపి తక్షణమే ఉపసంహరించుకోవాలి.మొబైల్ అంగన్వాడి సెంటర్ లను రద్దు చేయాలి కేంద్రం తెచ్చిన జాతీయ విద్యా విధానం రాష్ట్రంలో అమలు చేయరాదు అంగన్వాడి టీచర్స్ హెల్పర్సు కోర్టు తీర్పులు గ్రాటుటి వర్తింపు పర్మినెంట్ చేయాలి కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన 18000 వేతనం పిఎఫ్ సౌకర్యం కల్పించాలి. మినీ టీచర్స్ కు 10 నెలల బకాయి వేతనాలు చెల్లించాలి హెల్పర్సు నియమించాలి. మంత్రి సీతక్క హామీ ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచుతూ కొత్త జీవో ఇవ్వాలి ఎలాంటి షరతులు లేకుండా ఆసరా పెన్షన్ అమలు చేయాలి. ఎండాకాలంలో ప్రభుత్వ పాఠశాలలతో సమానంగా ఒంటిపూట బడి మే నెల అంతా టీచర్స్ కు హెల్పర్స్ కు ఇద్దరికీ సెలవులు నిర్ణయం చేయాలి వినతి పత్రంలో తెలిపిన 23 డిమాండ్స్ ను పరిష్కారం చేయాలిసమస్యలపై మెమొరాండం అందజేసిన సిఐటియు జిల్లా నాయకులు ధర్నా ఉద్దేశించి.మాట్లాడుతున్న సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డి వీరన్న, ప్రాజెక్ట్ నాయకులు సిహెచ్ కళావతి శై లజ నరసమ్మ, రత్నకుమారి నాగమణి మాధవి శశికళ జుబేదా పద్మ శైలజ భవాని తదితరులు పాల్గొన్నారు.

## ఏనుగు మనోహర్ రెడ్డి పై అభిమానం చాటుకున్న ఒక మధ్యతరగతి వికలాంగుడు ఓదెల నరేష్



**వేములవాడ మార్చి 17 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

ఏనుగు మనోహర్ రెడ్డి తన జన్మదినం సందర్భంగా మధ్యతరగతి వికలాంగుడు ఓదెల నరేష్ అరటిపండ్ల పంపిణీ చేసి తన అభిమానన్ని చాటుకున్నాడు.కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన ఒక మధ్యతరగతి కుటుంబానికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ సోమవారం రోజున మనోహర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా దాదాపు 51 మంది వృద్ధులకు అరటిప%శీ%డ్లు పంపిణీ చేశారు.ఈ పంపిణీ గత రెండు సంవత్సరాలనుండి అన్న మీద అభిమానం తో చేస్తున్నారు.వికలాంగుడు ఓదెల నరేష్ కుటుంబం చాలా బీద కుటుంబం మనోహర్ అన్న మీద అభిమానంతో వేములవాడ దేవస్థాన ప్రాంగణం లో అరటిపండ్ల పంపిణీ చేశారు.మనోహర్ అన్న ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారిని మనస్ఫూర్తి కోరుకుంటున్నా మధ్యతరగతి వికలాంగుడు ఓదెల నరేష్.

# ఆశా వర్కర్ల నిరసన..




**జమ్మికుంట, మార్చి 17 ( మన వార్త ప్రతినిధి):**

తమ డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని ఆశా వర్కర్లు జమ్మికుంట తాశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. అనంతరం డిప్యూటీ తాశీల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. సిఐటియు జిల్లా జైంట్ సెక్రెటరీ కొప్పుల శంకర్ హాజరై మాట్లాడుతూ 19 సంవత్సరాల నుంచి శాశ్వత వేతనం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆశలతో వెట్టిచాకిరి చేయించుకుంటుందని అవేదన వ్యక్తం చేశారు. డెలివరీ టార్గెట్లు పెట్టి మానసికంగా ఆశలను హింసిస్తున్నారని ఆరోపించారు. ఉద్యోగ భద్రత లేదు, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించలేదు. ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తమ అధికారంలోకి వస్తే ఆశలకు శాశ్వత వేతనం ఇస్తామని అన్నారు. 50 లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలని, శిక్షణ పొందిన ఆశలకు ఏఎన్ఎం ప్రమోషన్ ఇవ్వాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు కొలుగూరి సుజాత, ప్రధాన కార్యదర్శి పర్లపల్లి కవిత, ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి, కళావతి, కోమల ,యాదక్క మండలంలోని గ్రామాల ఆశలు పాల్గొన్నారు.

## జమ్మికుంట నుండి హైదరాబాద్ కు బస్సు పునరుద్ధించండి



**-సిపిఎం పార్టీ మండల సహాయ కార్యదర్శి వడ్లూరి కిషోర్...**

**జమ్మికుంట, మార్చి 17( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట పట్టణం నుండి హైదరాబాద్ కు బస్సు పునరుద్ధించాలని సిపిఎం మండల సహాయ కార్యదర్శి వడ్లూరి కిషోర్ కోరారు. హుజురాబాద్ పట్టణంలోని డిపో కార్యాలయంలో డిపో మేనేజర్ రవీంద్రనాథ్ కి వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం కిషోర్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణం నుండి జమ్మికుంట చుట్టుపక్కల గ్రామాల నుండి వేలాదిమంది ప్రజలు వివిధ అవసరాల కోసం ఆసుపత్రుల కోసం నిత్యం హైదరాబాద్ కు వెళ్తున్నారని అన్నారు. గతంలో ముద్దసాని దామోదర్ రెడ్డి హయాంలో చుట్టుపక్కల గ్రామాల నుండి కూడా బస్సు సౌకర్యం హైదరాబాదుకు ఉండేదని గత రెండు మూడు సంవత్సరాల నుండి బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జమ్మికుంట పర్యటన సందర్భంగా హామీ ఇచ్చారని ఇచ్చి ఆరు నెలలు అవుతున్న ఇంతవరకు బస్సు పునరుద్ధించలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రజల సౌకర్యార్థం జమ్మికుంట పట్టణం నుండి హైదరాబాద్ కు బస్సు సౌకర్యం కల్పించాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కే రమేష్ , అరవింద్, లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు..

**ఇల్లంతకుంట,మార్చి 17 ( మన వార్త ప్రతినిధి):**

ఇల్లంతకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.పాఠశాల విద్యార్థులు ఆటపాటలతో పలువురిని ఆకట్టుకుంది.ఇందులో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. జయప్రకాష్ మాట్లాడుతూ పిఎం శ్రీ పాఠశాలగా ఇల్లంతకుంట పాఠశాల ఎంపికైనందుకు చాలా సంతోషంగా ఉందని ఇది రెండవ సంవత్సరంగా పీఎం శ్రీ కొనసాగుతుంది పీఎం శ్రీ పాఠశాలలో భాగంగా పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులచే ఎక్స్పోజర్ విసిట్ లో భాగంగా రామప్ప వేయి స్తంభాల గుడి, ఈ సంవత్సరం సైన్స్ ల్యాబ్ 13 లక్షల వ్యయంతో నిర్మించడం జరుగుతుందని తెలిపారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలచే 10 కంప్యూటర్లు మరియు 25 ట్యాబులను ఇవ్వడం జరిగిందని, మా పిల్లలకి నాణ్యమైనటువంటి బోధన చేస్తున్నామని అనుభవాద్యులైనటువంటి ఉపాధ్యాయులచే ప్రతి సబ్జెక్టు టీచర్ విద్యార్థులకు బోధన చేస్తున్నారని గత సంవత్సరం మా పాఠశాలలో 9.5 ప్రథమ స్థానంగా నిలిచిందని అలాగే ఈ సంవత్సరం కూడా ఇల్లంతకుంట మండలంలో అత్యుత్తమ ఫలితాలను సాధిస్తామని తెలియజేశారు.ఇల్లంతకుంట మండల విద్యాధికారి కె.రాములు మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఇల్లంతకుంట పాఠశాల విద్యార్థులలో అత్యధిక విద్యార్థులచే కొనసాగుతుందని అలాగే విద్యాసామర్థ్యాలతో ప్రథమ స్థానంలో ఉందని అనుభవన్లో అయినటువంటి ఉపాధ్యాయులచే విద్యాబోధన కొనసాగుతూ చాలా చక్కగా పాఠశాల వార్షికోత్సవం నిర్వహించడం అభినందనీయమన్నారు .అలాగే ఈ పాఠశాలలో మంజూరైన పీఎంశ్రీ లో భాగంగా సైన్స్ ల్యాబ్ మరియు కంప్యూటర్ ల్యాబ్ ఎక్స్పోజర్ విజిట్ ,ఫీల్డ్ ట్రిప్ వీటన్నింటినీ సందర్శించడం జరిగిందని విద్యార్థుల్లో ఒక నూతన ఒరవడిని, ఉత్తేజాన్ని నింపడం కొరకు ఇల్లందకుంట పాఠశాల పాల్పడుతుందని, అలాగే గత సంవత్సరం 100శాతం ఉత్తీర్ణతతో 9.5 జిపిఏ సాధించిందని ఈ సంవత్సరం కూడా అత్యధిక మార్కులతో 100శాతం ఉత్తీర్ణతతో కొనసాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. జయ ప్రకాష్,మండల విద్యాధికారి కె. రాములు,పాఠశాల ఉపాధ్యాయులు సిహెచ్. వేణు, శంకర్, కే సత్యనారాయణ, జి. అన్నపూర్ణ, రాధికారానీ, కౌసల్య, సురేష్,మనోహర్ రెడ్డి, రామకృష్ణ ,సుధాకర్, లక్ష్మణాచారి తదితరులు పాల్గొన్నారు.